# పెన్ పవర్


తెలంగాణ రౌండప్

గురువారం 10 ఏప్రిల్ 2025 పేజీలు 8





భవనం ముందు పెట్టిన నారాయణ హైస్కూల్ బోర్డు..



లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులోని అక్రమ నిర్మాణంపై దర్జాగా నారాయణ సంస్థల లోగో పెయింటింగ్..

టౌన్‌ప్లానింగ్ అధికారుల అండ ఉందనే..! అహంకారంతో నిర్మాణదారుల అత్యుత్సాహం ప్రజలను ప్రమాదంలో పడేస్తుంది..! నిబంధనలు పాటించని అక్రమ నిర్మాణాలు.. అసలు నుమతులే తీసుకోని నిర్మాణ దారులకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం కఠినమైన నిబంధనలతో 2019లో అమలు చేసిన మున్సిపల్ చట్టం టిజి-బిపాస్ రోజురోజుకు అబాసు పాలవుతుంది.. టిజి-బిపాస్ చట్ట ప్రకారం, నిర్మాణ అనుమతులు జారీచేస్తున్న టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ..! ఆతర్వాత పర్యవేక్షణ లేమితో, నిబంధనలకు తిలోదకాలు వదిలి, ప్రమాదకర కట్టడాలను ప్రోత్సహిస్తుంది.. అధికారుల కారణం ఏమైనప్పటికీ..! అగ్నిప్రమాదాలు, భూకంపాలు సంభవించినప్పుడు, ప్రాణనష్టం వాటిల్లినప్పుడు, తెలుస్తుంది.. చట్టం తెలిసిన కమిషనర్‌లు, నిర్మాణ నిబంధనలపై అవగాహనతో ఉద్యోగం పొందిన, అధికారులు.. అక్రమార్కులకు విధులు తాకట్టు పెట్టి వ్యవహరిస్తున్నారని స్పష్టమవుతుంది..? ఉన్నతాధికారులకి చెప్పుకోవడానికో సాకులు..! సొంత థియరీతో సమర్పించుకోవడానికో చర్యల నివేదిక ఒకటి ఉంటే చాలు..! అనుకునే అధికారుల తీరుపై నేటి "పెన్ పవర్" దినపత్రిక ప్రత్యేక కథనం..

మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 9:



బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులోని అక్రమ కట్టడం.. ప్రారంభంలో కమర్షియల్ షెట్టర్‌లు.. ఫైల్ ఫోటో..

- దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ ఎదురుగా రెసిడెన్షియల్ భవనం..
- నివాసయోగ్యమైన భవనంలో.. కమర్షియల్ కార్యకలాపాలు..
- అక్రమ భవనంలో "నారాయణ హైస్కూల్" ఏసీ క్యాంపస్..
- మరోవైపు"నారాయణ హైస్కూల్" నిర్వహణకి ఎలాంటి అనుమతుల్లేవని ఎంఈఓ వెల్లడి..
- టౌన్‌ప్లానింగ్ నిర్లక్ష్యంతో..! నిబంధనలు పాటించని నిర్మాణానికి "ఓసీ" జారీ..
- అదే నిర్మాణంలో "హైస్కూల్" నిర్వహణపై ఎంఈఓతో "పెన్ పవర్" ప్రస్తావించగా..!
- కార్పోరేట్ పాఠశాల నిర్వాకాన్ని బట్టబయలు చేసిన మండల విద్యాశాఖ అధికారి..!
- ఏడాది కాలంగా సంబంధిత పాఠశాలకి తాము అనుమతులు ఇవ్వలేదన్న"ఎంఈఓ"..

-2లో

## బౌరంపేట్ "నారాయణ హైస్కూల్‌కి"..!

# అనుమతుల్లేవు..!

విచారణ చేసి సీజ్ చేస్తామన్న దుండిగల్ మండలం ఎంఈఓ కృష్ణ వివరణ..

## మెట్రోరైలు ఎండీగా ఎన్వీఎస్‌రెడ్డి పునర్నియామకం



హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్ మెట్రో రైలు లిమిటెడ్(హెచ్ఎంఆర్ఎల్), హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్(హెచ్ఏఎంఎల్) ఎండీగా ఎన్వీఎస్‌రెడ్డిని కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. మెట్రో రెండోదశ 'ఏ' భాగం పనులు ప్రారంభించాల్సి ఉండటం, 'బి' భాగం పనులు ప్రణాళిక దశలో ఉండటంతో ఆయన సేవలు అవసరమని భావించిన ప్రభుత్వం పునర్నియామకం చేపట్టింది. ఆయన పదవీకాలాన్ని ఏప్రిల్ 1 నుంచి ఏడాదిపాటు పొడిగిస్తూ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎం.దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు.

-3లో

## ముదురుతున్న మంచు కుటుంబ వివాదం

- జల్‌పల్లిలోని నివాసంలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన మనోజ్
- గేట్లు తెరవకుండా విష్ణు అనుచరులు అడ్డుకోవడంతో ధర్నా



హైదరాబాద్ పెన్ పవర్: మంచు కుటుంబ వివాదం మళ్లీ ముదురుతోంది. హైదరాబాద్ శివారు జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసం లోపలికి ఆయన రెండో


-3లో

# బౌరంపేట్ “నారాయణ హైస్కూల్‌కి”..! అనుమతుల్లేవు..!




పెన్ పవర్ వార్తా కథనంతో.. షెట్టర్‌లు తొలగించి.. నారాయణ హైస్కూల్‌కి అద్దెకు.. బోర్డు ఉన్నది చూడవచ్చు..

**మల్లంపేట్‌కి చెందిన బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధి సిఫార్సులతో అక్రమ నిర్మాణ దారునికి టౌన్‌ప్లానింగ్ అధికారులు సహకరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి.. మరోవైపు విద్యాశాఖ నుండి ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా..! “నారాయణ హైస్కూల్‌ను” నిర్వహిస్తున్న పాఠశాల యాజమాన్యంపై..! రెసిడెన్షియల్ అనుమతులతో, నిబంధనలు తుంగలోతొక్కి కమర్షియల్ కార్యకలాపాలకి..! అద్దెకు ఇచ్చిన భవన యాజమాన్యంపై కఠిన చర్యలు చేపట్టకపోతే విద్యార్థులను రిస్కులో పెట్టినట్లే..! ఇప్పటికే విద్యాశాఖ అనుమతులు లేవు.. అగ్నిమాపక విభాగం నుండి అనుమతులు కూడా తప్పనిసరి..! రెండు వైపులా మెట్లతో దారిని చూపించాలి..! నివాసయోగ్యమైన భవనం అయినందున.. కమర్షియల్‌కి ఏమాత్రం అవకాశం లేదు.. తప్పుడు ఆక్యుపెన్సీ సర్టిఫికేట్ ఉన్నప్పటికీ..! అది రెసిడెన్షియల్ నిర్మాణానికి మాత్రమే వర్తిస్తుంది.. ఓసి లేకపోతే నిబంధనల ప్రకారం విద్యాశాఖ అనుమతులు లభించవు..! ఇన్ని అడ్డంకులు ఉన్న భవనంలో “హైస్కూల్ నిర్వహణ” ఎలా సాధ్యమవుతుందో..? మున్సిపల్, విద్యాశాఖ అధికారులు తేల్చాలి..**




OFFICE OF THE DUNDIGAL Municipality/Municipal Corporation TS-bPASS

Medchal-Malkajgiri DISTRICT

APPROVAL FOR BUILDING CONSTRUCTION

To,

Sri/Smt. 1. Sri,1. SMT. BETHI SUCHARITHA. W/o,W/O. SRI. B. RAJAREDDY., 2. Sri,SMT. VUYYURU SUDHEERA. S/o, W/O. SRI. V. SURAREDDY , 3. Sri,THUPALLY VIJAYA BHASKARREDDY S/o,Sri. T. LAXMINARASIMHA REDDY

epresented By:

Address: R/o. Flat no 103 Comfort Center, Pragathi Nagar, Hyderabad

Pin Code : 500090

Telangana.

| | | |
|---|---|---|
| FILE No. | : | 004339/BP/DTCP/3144/0020/2023 |
| PERMIT No. | : | 0013/BP/3144/2023 |
| DATE | : | 30 May, 2023 |

Sir / Madam,

Sub: DUNDIGAL Municipality/Municipal Corporation - Medchal-Malkajgiri District - TS-bPASS - Construction of Residential Bldg/Apartment building - Approval - under section 174(6) of Telangana Municipalities Act 2019 - Issued.

Ref: 1.Your Application dated: 17 April, 2023
2.G.O.Ms.No.168, M.A., dt.07-04-2012.
3.G.O.Ms.No.7, M.A., dt.05-01-2016.
4.GO. Ms. No. 62 MA dated 21.03.2020
5.Telangana Municipalities Act, 2019
6.TS-bPASS Act, 2020

Your application submitted in the reference 1st citied has been examined with reference to the rules and regulations in force and permission is hereby sanctioned conditionally as detailed below:

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT AND LICENSED PERSONNEL DETAILS: | | | |
| 1 | Applicant | 1. Sri,1. SMT. BETHI SUCHARITHA. W/o,W/O. SRI. B. RAJAREDDY., 2. Sri,SMT. VUYYURU SUDHEERA. S/o, W/O. SRI. V. SURAREDDY , 3. Sri,THUPALLY VIJAYA BHASKARREDDY S/o,Sri. T. LAXMINARASIMHA REDDY | | |
| 2 | Represented By | | | |
| 3 | Developer / Builder | MS.SRI VINAYAKA ASSOCIATES Rep. by. SRI S. JANARDHAN | Lic.No. | BL/4062/2020 |
| 4 | Licensed Technical Person | K Hymavathi | Lic.No. | CA/2007/41423 |
| 5 | Structural Engineer | Konda siva prasadreddy | Lic.No. | 206/A/Engineer/GHMC |
| 6 | Others | NA | | |
| B | SITE DETAILS | | | |
| 1 | Survey / Premises No. | 541,542,544,545,547,548,554,555,560 | | |
| 2 | Plot No. | 858A and 859A | House No. | - |
| 3 | Is this plot part of | LRS Approved | | |
| | LRS Proceeding No. | HMDAL199168/LRS/MED/Plg/HMDA/2015-16 | LRS Proceeding Date | 23/01/2018 |
| 4 | Street | Lahari greenpark road | | |
| 5 | Village | Bowrampet | Locality | Bowrampet |
| 6 | Town / City | NA | Ward | 1 |
| C | DETAILS OF PERMISSION SANCTIONED | | | |


Building - RESIDENTIAL (BUILDING) (Height (m): 15)

| | | Ground | | Upper floors | | Parking floors | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Floors | | | | | | | |
| 2 | Use | No. | Area (m2) | No. | Area (m2) | Level | No. | Area (m2) |
| a | Residential | 1 | 244.89 | 4 | 1,486.84 | Cellar | 1 | 504.55 |
| b | Commercial | 0 | 0.00 | 0 | 0.00 | Stilt | 0 | 0.00 |
| c | Others | 0 | 0.00 | 0 | 0.00 | U.Floors | 0 | 0.00 |
| d | No of floors | 1 Cellar + 1 Ground + 4 upper floors | | | | | | |
| e | Set backs (m) | Front 4.00 | | Rear 4.00 | | Side I 4.00 | | Side II 4.00 |
| 4 | Site Area (m2) | 835.62 | | | | | | |
| 5 | Road affected area (m2) | 0 | | | | | | |
| 6 | Net Area(m2) | 835.62 | | | | | | |
| 7 | Tot-lot (m2) | 68.55 | | | | | | |
| 8 | Height (m) | 15.00 | | | | | | |
| 9 | No. of RWHPs | 1 | | | | | | |
| 10 | No. of Trees | NA | | | | | | |
| 11 | Others | NA | | | | | | |
| D | DETAILS OF FEES PAID (RS.) TOTAL : | | | | | | | |

004339/BP/DTCP/3144/0020/2023 Page 1 of 4

| Sr.No. | Description | Amount |
|---|---|---|
| Initial Fee | | |
| 1 | Processing Fee | 10,000.00 |
| Building Permit Order Fee | | |
| 1 | Betterment Charges | 31,781.00 |
| 2 | Building Permit Fee | 69,269.00 |
| 3 | Debris Charges | 2,500.00 |
| 4 | Development Charges (built Up Area) | 1,73,173.00 |
| 5 | Development Charges (land) | 66,850.00 |
| 6 | Enviromment Impact Fees | 80,117.00 |
| 7 | Postage/ Advertisement Charges | 2,500.00 |
| 8 | Rain Water Harvesting Charges (deposit) | 8,356.00 |
| 9 | Site Approval Fees | 8,356.00 |
| 10 | TSbPASS Charges | 5,000.00 |
| 11 | Vacant Land Tax | 13,592.00 |
| Labour Fee | | |
| 1 | 1% Labour Cess | 2,93,657.00 |
| | Total : | 7,65,151.00 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| E | OTHER DETAILS : | | | | | |
| 1 | Contractor's all Risk Policy No. | NA | Date | NA | Valid Upto | NA |
| 2 | Notarised Affidavit No. | 14039/2023 | Date | 26 May, 2023 | Area (m2) | 191.86 |
| 3 | Enter Sr. No. in prohibitory Property Watch Register | 14039/2023 | | | Date | 26 May, 2023 |
| 4 | Floor handed over | First floor | S.R.O. | QUTHBULLAPUR | | |
| F | TOT LOT | | | | | |
| | All Residential/Institutional/Industrial Plots above 750 Sq.mts in addition to 1mts green strip 5% of the site area to be developed as organized open space and be utilized as greenery, totlot or soft land scaping etc. | 68.55 | | | | |
| G | DETAILS OF PAYMENT | | | | | |
| 1 | Total Fee | 765,151.00 | | | | |
| 2 | Mode of Payment | RAZORPAY | | | | |
| 3 | Transaction Ref. Details | TS/10886/2023 | | | | |
| H | Construction to be Commenced Before | 30 November, 2023 | | | | |
| I | Construction to be Completed Before | 30 May, 2026 | | | | |




OFFICE OF THE DUNDIGAL Municipality/Municipal Corporation TG-bPASS

OCCUPANCY CERTIFICATE

Application No. 010538/OC/DUND/3144/0077/2024 Date : 07/10/2024

| | | | |
|---|---|---|---|
| Proceedings No: | 0062/OC/3144/2024 | Occupancy Issued Date: | 07 October, 2024 |
| Building Permit No: | 0013/BP/3144/2023 | Building Permit Date: | 30 May, 2023 |
| Ref: | Building Commencement Notice submitted by the Applicant | | 01 June, 2023 |
| | Building Completion Notice submitted by the Applicant | | 23 September, 2024 |

The Owners/Builder/Developer /Licensed Architect/Engineer / Structural Engineer have given the Building Completion Notice that the building has been completed as per the specifications of Sanctioned Plans and it is declared that the building conforms in all respects to the requirements of the building regulations contained under the statutory provisions in the respective Municipal Act and Building Bye Laws/Rules issued by the Govt.

**This is to certify that the building has been inspected and is declared fit for occupation.**

| | | | | |
|---|---|---|---|---|
| A | NAME OF THE OWNER/Developer | Sri 1. SMT. BETHI SUCHARITHA. | | |
| B | LOCATION OF THE PROPOSED SITE | | | |
| 1. | Plot No. | 858A and 859A | 2. Sanctioned Layout No. / LRS No. | HMDAL199168/LRS/MED/Plg/HMDA/2015-16 |
| 3. | Survey No. | 541,542,544,545,547,548,554,555,560 | 4. Village | Bowrampet |
| 5. | Mandal | Dundigal-Gandimaisamma | 6. District | Medchal-Malkajgiri |
| 7. | Locality | Bowrampet | | |
| C | DETAILS OF THE COMPLETED BUILDING | | | |
| 1 | Building Permit / Proceedings No. | 004339/BP/DTCP/3144/0020/2023 | Building Permit / Proceedings Date | 17 April, 2023 |
| 2 | a Due date for completion of the building | | 30 May, 2026 | |
| | b Date on which completion notice submitted | | 23 September, 2024 | |
| | c Whether it is completed within the stipulated time | | YES | |
| 3 | Site Area (m2) | As per sanctioned Plan 835.62 | Road Widening Area(If any) 0.00 | Net Area 835.62 |
| 4 | Payment of Compounding fees calculated: 0/- | | | |
| D | BUILDING WISE DATA | | | |

| | | | |
|---|---|---|---|
| | Building Name | Building Name RESIDENTIAL (BUILDING) | |
| 4 | No. of Floors | Cellar + Stilt | Ground +Upper Floors |
| | a As per Sanctioned Plan | Celler | Ground Floor+4 Upper Floor |
| | b As per Site Building Plan | Celler | 11 Ground Floor+4 Upper Floor |
| 5 | Use of the Building | | |
| | a As per Sanctioned Plan | | RESIDENTIAL |
| | b As per Site Building Plan | | RESIDENTIAL |
| 6 | Floor Area (m2) | | |
| | a As per Sanctioned Plan | | 1731.73 |
| | b As per Site Building Plan | | 1731.73 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 7 | Setbacks(m) | Front | Rear | Side-1 | Side-2 |
| | a As per Sanctioned Plan | 4.00 | 4.00 | 4.00 | 4.00 |
| | b As per Site Building Plan | 4.00 | 4.00 | 4.00 | 4.00 |
| | c Extent of deviation in % | - | - | - | - |
| 8 | Height (m) | | | | |
| | As per Sanctioned Plan | 15 | | | |
| | As per Site Building Plan | 15 | | | |
| 9 | | i) Parking Area (m2) | | ii)Tot -lot area (m2) | |
| | a As per Sanctioned Plan | 649 | | 68.55 | |
| | b As per Site Building Plan | 649 | | 68.55 | |
| 10 | RWH(Rain Water Harvesting ) | | | | |
| | As per Sanctioned Plan | 1 | | | |
| | As per Site Building Plan | 1 | | | |

To,
Smt/Sri/Kum
Sri$1. SMT. BETHI SUCHARITHA
-

| DRC No. | Area (Sq. Yds) | Market value |
|---|---|---|
| | | |

Yours Faithfully

Name : Commissioner DUNDIGAL
Date: 10/07/2024 6:45:02 PM
Designation : Commissioner

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మున్సిపల్ పరిధి, బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీ సమీపంలోని..! లహరి గ్రీన్‌పార్క్ ఎదురుగా ఉన్న “బిఎస్ఆర్ ఐకాన్‌లోని” ప్లాట్ నెం.858/ఏ, 859/ఏ ప్లాట్‌లకి చెందిన స్థలం సుమారు 940 గజాల్లో నిర్మాణానికి..! దుండిగల్ మున్సిపాలిటీ నుంచి “1 సెల్లార్, 1 గ్రౌండ్, 4 పై అంతస్తులకు” రెసిడెన్షియల్ అనుమతులు తీసుకున్నారు.. ప్రమాదాల భారీ నుండి బయట పడేందుకు వీలుగా, నివాసయోగ్యమైన ఈ భవనం చుట్టూ..! టిజి-బిపాస్ చట్టం నిబంధనల ప్రకారం, 4 మీటర్లు (13.5 ఫీట్లు) సెట్‌బ్యాకులు వదిలిపెట్టి నిర్మాణం చేపట్టాలని పర్మిషన్‌లో సూచించారు.. అయినప్పటికీ సంబంధిత బిల్డర్ నిర్మాణ దశలోనే కమర్షియల్ కార్యకలాపాలకు అనుగుణంగా ప్లాన్ చేశాడని స్పష్టమవుతుంది.. మొదట్లో రోడ్డువైపు కమర్షియల్ షెట్టర్‌లను నిర్మించగా.. భవనం చుట్టూ ఉన్న 4 మీటర్ల సెట్‌బ్యాకుల స్థలంలో ఒకవైపు ఉన్న సెట్‌బ్యాకులను ఆక్రమించి వాచ్‌మెన్ రూమును నిర్మించాడు.. దీంతో అనుమతులు తీసుకున్నప్పటికీ అక్రమ భవనంగా తయారైంది.. దీనికి తోడు మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణలో ఇవ్వాల్సిన “ఆక్యుపెన్సీ సర్టిఫికేట్” గుడ్డిగా జారీచేశారని తెలుస్తుంది..

## పెన్ పవర్ వార్తా కథనంతో.. కమర్షియల్ షెట్టర్‌లు తొలగింపు..

సంబంధిత రెసిడెన్షియల్ భవనంలో కమర్షియల్ షెట్టర్‌లు అంటూ “పెన్ పవర్” దినపత్రికలో వార్తను ప్రచురించగా, మున్సిపల్ అధికాతులు కూల్చివేతలకు వెళ్ళారు.. దీతో సంబంధిత భవన నిర్మాణ దారులు అప్రమత్తం అయ్యారు.. షెట్టర్‌లని తామే తొలగించుకుంటామని చెప్పడంతో ఎలాంటి చర్యలు తీసుకోకుండా మున్సిపల్ అధికారులు వెనుదిరిగారు.. అనుమతులు రెసిడెన్షియల్ అయినప్పటికీ, కమర్షియల్ చేయాలనే ఉద్దేశంతో, ఆ తర్వాత మరో సరికొత్త పథకంతో “నారాయణ హైస్కూల్” నిర్వాహణకి అద్దెకు ఇచ్చారు.. ఏదో సామెత చెప్పినట్టు..! చింతకాయలు రాల్చడానికి ఏ రాయి అయితే నేమి..?

## నారాయణ హైస్కూల్‌కి అనుమతులు ఇవ్వలేదు: ఎంఈఓ దుండిగల్..

నిబంధనలు పాటించని, అక్రమ నిర్మాణంలో నిర్వహిస్తున్న “నారాయణ హైస్కూల్‌లో” అడ్మిషన్‌లు తీసుకుంటున్న విషయంపై, పాఠశాల అనుమతులపై..! దుండిగల్ మండలం విద్యాధికారి కృష్ణతో “పెన్ పవర్” ప్రతినిధి ప్రస్తావించగా..! కార్పొరేట్ విద్యాసంస్థల బరితెగింపుపై “ఎంఈఓ” కీలక సమాధానం ఇచ్చారు.. బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ ఎదురుగా ఉన్న నిర్మాణంలో “నారాయణ హైస్కూల్‌కి” తాము ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని దుండిగల్ మండల విద్యాధికారి (ఎంఈఓ) కృష్ణ బుధవారం పెన్ పవర్ ప్రతినిధితో పేర్కొన్నారు.. సంబంధిత పాఠశాలను సందర్శించి, విచారణ జరిపి సీజ్ చేస్తామని మండల ఎడ్యుకేషన్ అధికారి (ఎంఈఓ) పెన్ పవర్ ప్రతినిధితో తెలిపారు..

## అక్రమ నిర్మాణంలో.. అనుమతుల్లేని హైస్కూల్ నిర్వహణ..

దుండిగల్ మున్సిపల్ పట్టణ ప్రణాళిక సహకారంతో, బౌరంపేట్ లహరి గ్రీన్‌పార్క్ రోడ్డులోని అక్రమ నిర్మాణాన్ని పూర్తిచేశారు.. కానీ టౌన్‌ప్లానింగ్ అధికారులు అనుమతులు ఎందుకు మంజూరు చేశారో..! నిబంధనలు పాటించని వారిపై చర్యలు ఎందుకు తీసుకోరో తెలియదు.. దానికి ఫలితంగా అక్రమ నిర్మాణ దారులు “అనుమతుల్లేని “ నారాయణ హైస్కూల్‌కి” అద్దెకు ఇచ్చారు.. రెసిడెన్షియల్ భవనంలో కమర్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని పలుమార్లు పెన్ పవర్ దినపత్రికలో వార్తను ప్రచురించినా..! మున్సిపల్ చర్యలు లేవంటే టిజి-బిపాస్ చట్టాన్ని దుండిగల్ మున్సిపల్ అధికారులు ఏమేరకు నిర్లక్ష్యం వహిస్తున్నారో గమనించండి..

# సిబిల్ స్కోరుకు హోమ్‌లోన్‌కి సంబంధం ఏంటి..? లక్షలు సేవ్ చేసుకోండిలా..




**హైదరాబాద్ పెన్ పవర్:** రిజర్వు బ్యాంక్ కీలక వడ్డీ రేట్లలో తగ్గింపులను ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో చాలా మంది హోమ్ లోన్స్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే చాలా మంది లోన్ కోసం ప్రయత్నించటానికి ముందుగా తెలుసుకోవాల్సిన కొన్ని కీలకమైన అంశాలు ఉన్నాయి. అయితే సరైన సిబిల్ స్కోర్ వల్ల లక్షల్లో డబ్బును ఎలా సేవ్ చెయ్యొచ్చనే విషయాన్ని ఇక్కడ ముందుగా తెలుసుకోండి.

వ్యక్తులు హోమ్ లోన్ కోసం ఏదైనా బ్యాంకును లేదా ఆర్థిక సంస్థను సంప్రదించినప్పుడు వాళ్లు ముందుగా పరిశీలించేది క్రెడిట్ స్కోర్ లేదా సిబిల్ స్కోర్. దీని ద్వారా రుణగ్రహీత క్రెడిట్ వర్తినెల్, అతని ఆర్థిక చరిత్ర ద్వారా చెల్లింపుల ట్రాక్ రికార్డ్, ఆర్థిక క్రమశిక్షణ వంటి అనేక అంశాలను పరిశీలిస్తారు. దీని ద్వారా సదరు వ్యక్తికి లోన్ ఇవ్వాలా వద్దా లేకపోతే ఎంత వడ్డీకి లోన్ ఇవ్వాలి వంటి అంశాలను ఆర్థిక సంస్థలు, బ్యాంకులు నిర్ణయించుకుంటాయి. ఇతర రుణాల విషయంలో కూడా ఇదే ఫార్ములాను వారు ఉపయోగిస్తారు.అందువల్ల మంచి సిబిల్ ఉన్న వ్యక్తులకు బ్యాంక్ తక్కువ రిస్క్ కలిగిన వ్యక్తుల కేటగిరీలో సరసమైన వడ్డీకి లోన్ ఆఫర్ చేస్తాయి. తద్వారా వ్యక్తులకు హోమ్ లోన్ నెలవారీ ఈఎంఐలో వడ్డీ భారం తగ్గుతుంది. అందువల్ల వ్యక్తులు ఆర్థిక క్రమశిక్షణతో తమ క్రెడిట్ కార్డు బిల్లులు, కన్జూమర్ లోన్ చెల్లింపులు, పర్సనల్ లోన్ చెల్లింపులు సమయానికి మిస్ కాకుండా చేయాల్సి ఉంటుంది. వీటి చెల్లింపుల రికార్డు ద్వారా రుణం ఇవ్వటం ఎంతవరకు సేఫ్ అనే అంశాలను కూడా ఆర్థిక సంస్థలు అంచనా వేస్తుంటాయని రుణగ్రహీతలు తెలుసుకోవాలి.

వాస్తవానికి దేశంలో ఈక్విఫ్యాక్స్, సిబిల్, ఎక్స్‌పీరియన్, సీఆర్ఐఎఫ్ వంటి సంస్థలు ప్రజల ఆర్థిక చరిత్రకు అనుగుణంగా రేటింగ్ ఇస్తుంటాయి. ఇది 300 నుంచి 900 మధ్య ఉంటుంది. ఇక్కడ 800 పాయింట్ల కంటే ఎక్కువ క్రెడిట్ స్కోర్ ఉండే వ్యక్తులకు హోమ్ లోన్ తక్కువ రేటుకు అందుతుంది. ఉదాహరణకు వీరికి యూనియన్ బ్యాంక్ 8.1 శాతానికి లోన్ అందిస్తోంది. అలాగే 700-749 మధ్య స్కోర్ ఉండే వ్యక్తులకు రుణం 8.85 శాతానికి లభిస్తోంది. 650 పాయింట్ల కంటే దిగువన రేటింగ్ ఉంటే 10 శాతం ఎక్కువ వడ్డీ రేట్లకు రుణాన్ని పొందాల్సి ఉంటుంది.

ఉదాహరణకు మీరు 8.1 శాతం వడ్డీ రేటుతో (క్రెడిట్ స్కోర్: 800) 25 సంవత్సరాల కాలానికి రూ.50 లక్షల రుణం తీసుకుంటే.. నెలకు చెల్లించాల్సిన %జువీ×% సుమారు రూ.38వేల 923 అవుతుంది. దీనికింద మొత్తం వడ్డీ చెల్లింపులు రూ.66.76 లక్షలవుతుంది. అయితే సిబిల్ 800 పాయింట్ల కంటే తక్కువ ఉన్న రుణగ్రహీత 8.85 వడ్డీ రేటుకు ఇదే రుణాన్ని పొందితే నెలకు చెల్లించాల్సిన ఈఎంఐ రూ.41వేల 618 అవుతుంది. దీంతో చెల్లించాల్సిన వడ్డీ మొత్తం పెరిగి రూ.74.85 లక్షలకు చేరుకుంటుంది. అంటే క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉన్నట్లయితే అధిక వడ్డీ రేట్ల వల్ల లక్షల్లో నష్టాన్ని చూస్తున్నారు. అందుకే ఎల్లప్పుడూ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ సమయానికి చెల్లింపులు చేయటం, ఎక్కువగా రుణాలపై ఆధారపడకుండా ఉండటం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఇది హోమ్ లోన్ విషయంలో లక్షల్లో వడ్డీ భారాన్ని తగ్గిస్తుందని చెబుతున్నారు.

# ఆందోళనలో అలేఖ్య చిట్టి ఆరోగ్యం.. 3 రోజులుగా ఐసీయూలోనే..



**హైదరాబాద్ పెన్ పవర్:**వారం, పది రోజులుగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ట్రెండింగ్ టాపిక్ ఏదైనా ఉందంటే అది అలేఖ్య చిట్టి పికిల్స్.. ఒక్క ఆడిపోయో లీక్ దెబ్బకి ముగ్గురు అమ్మాయిల పచ్చళ్ల బిజినెస్ క్లోజ్ చెయ్యడంతోపాటూ ఇకనైనా మాపై మీమ్స్, ట్రోల్స్ ఆపండి అంటూ రిక్వెస్ట్ చేసుకునే స్టేజ్ కి వచ్చేశారు.. అయితే వరుస ఆడియో, వాట్సాప్ లీకుల కారణంగా మీమర్స్ కి మంచి స్టఫ్ దిరికింది.. ఇంకేముంది.. అందరూ అలేఖ్య చిట్టి సిస్టర్స్ గురించి వరుసగా వీడియోలు, మీమ్స్ చేస్తూ వైరల్ చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం అలేఖ్య ఆరోగ్యం దెబ్బతిని హాస్పిటల్ లో చేరినట్లు అలేఖ్య సోదరి సుమ ఓ వీడియో ద్వారా తెలిపింది.

ప్రస్తుతం అలేఖ్య ఆరోగ్యం బాగాలేదని ఈ క్రమంలో ఊపిరి కూడా తీసుకోలేని స్థితిలో ఐసీయూలో ఉందని కాబట్టి ఇకనైనా ఆమెపై ట్రోల్స్ మీమ్స్ ఆపాలని కోరింది. ఇటీవలే తమ తండ్రి మరణించాడని.. ఇంతలోనే మళ్ళీ మరో మరణం జరిగితే తట్టుకోలేమని ఆవేదన వ్యక్తం చేసింది. అలాగే అలేఖ్య కూడా సారీ చెప్పినప్పటికీ కొందరు కావాలనే పదేపదే టార్గెట్ చేస్తున్నారని ఇది సరికాదని వాపోయింది. మాకు పచ్చళ్ళు బిజినెస్, యూట్యూబ్ వీడియోలు ఇవేమి వద్దు.. మా అలేఖ్య బ్రతికితే చాలు ప్లీజ్ ఇకైనైనా ఆపండి అంటూ రిక్వెస్ట్ చేసింది. ఇక అలేఖ్య మరో సోదరి రమ్య కూడా ఈ ట్రోలింగ్ పై మాట్లాడుతూ సీరియస్ అయ్యింది. ప్రస్తుతం రాష్ట్రంలో రేపులు, మర్డర్లు జరుగుతున్నాయని, ఇవే కాకుండా ఎన్నో ఇతర సమస్యలు ఉన్నప్పటికీ కొందరే కావాలనే అలేఖ్య చిట్టి పికిల్స్ విషయాన్ని పెద్దది చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. అలేఖ్య తప్పు చేసింది.. అందుకే సారీ కూడా చెప్పిందని కానీ కొందరు కావాలనే ఈ విషయాన్ని ఎత్తి చూపుతున్నారని ఇది సరికాదని వాపోయింది. ఏదేమైనప్పటికీ కష్టపడి పికెల్స్ బిజినెస్ ని బిల్డ్ చేసుకున్నప్పటికీ కస్టమర్స్ తో కమ్యూనికేషన్ కారణంగా దెబ్బకి కూలిపోయిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.

## మెట్రోరైలు ఎండీగా ఎన్వీఎస్‌రెడ్డి పునర్నియామకం

- మొదటి పేజి తరువాయి

వేర్వేరు ప్రభుత్వ విభాగాల్లో పదవీ విరమణ తర్వాత కొనసాగుతున్న అధికారులు, సిబ్బందిని తొలగిస్తున్నట్లు ప్రభుత్వం మార్చి 28న ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. మెట్రోరైలు సంస్థ నుంచే 28 మంది అధికారులు ఉద్వాసనకు గురయ్యారు. వీరిలో ఎన్వీఎస్‌రెడ్డి ఇప్పటికే నియమితులు కాగా.. మిగతా అధికారుల్లో ఎంత మందికి మళ్లీ అవకాశం ఇస్తారనేది ఆసక్తికరంగా మారింది.

## ముదురుతున్న మంచు కుటుంబ వివాదం

- మొదటి పేజి తరువాయి

కుమారుడు మనోజ్ వెళ్లేందుకు ప్రయత్నించగా.. పెద్ద కుమారుడు విష్ణు అనుచరులు అడ్డుకోవడం హైడ్రామాకు దారి తీసింది. కొద్దిసేపు ధర్నా చేసిన మనోజ్.. తర్వాత వెళ్లిపోయారు. బుధవారం ఉదయం 10.30 గంటల సమయంలో మనోజ్ జల్‌పల్లిలోని నివాసానికి వచ్చారు. అప్పటికే విష్ణు అనుచరులు గేటుకు ఇనుప గొలుసులు కట్టి మూసేశారు. లోపలికి అనుమతించాలని, తన వస్తువులు, కుక్కపిల్లల్ని తీసుకెళ్తానని మనోజ్ చెప్పినా గేట్లు తెరవలేదు. ఇంట్లో మోహన్‌బాబు, విష్ణు లేరని.. వారు చెబితేనే గేట్లు తెరుస్తామంటూ బదులిచ్చారు. ఆగ్రహం వ్యక్తం చేసిన మనోజ్.. గేటు ముందు ఎండలో గంటసేపు బైఠాయించారు. తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. విష్ణుపై విమర్శలు చేశారు.

**భైరవం పోటీతో కన్నప్ప వాయిదా: మనోజ్**

విష్ణు రోజురోజుకూ దిగజారుతున్నారని, తనపై కోపం ఎలా తీర్చుకోవాలో తెలియక ఏవేవో చేస్తున్నారని మనోజ్ ఆరోపించారు. “నాకు ఆస్తులేవీ వద్దని, విష్ణుకు ఏం కావాలో తీసుకోవాలని మా అమ్మకు స్పష్టంగా చెప్పాను. కన్నప్ప సినిమాకు పోటీగా నేను నటించిన భైరవం విడుదల చేద్దామనుకున్నాం. విష్ణు వెంటనే కన్నప్ప విడుదల వాయిదా వేశారు. నా వస్తువులను, మూడు కుక్కపిల్లల్ని తీసుకెళ్లడానికి ఇంటికి వెళ్తే లోనికి రానివ్వలేదు. లోపల 25 మంది రౌడీషీటర్లు తప్ప ఇంకెవరూ లేరు. నా ఇంట్లోకి నేను వెళ్లడానికి ఆర్డరు కావాలంటున్నారు. జల్‌పల్లి నివాసంలో మేమిద్దరం ఉండొచ్చని హైకోర్టు ఆదేశాలిచ్చింది. నేను ఇంట్లో నుంచి బయటకు వెళ్లగానే అంతా ధ్వంసం చేశారు. రాచకొండ కమిషనర్ బైండోవర్‌ను విష్ణు ఉల్లంఘించారు. నాపై జరుగుతున్న దౌర్జన్యాలపై ఫిర్యాదు చేసినా.. పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ పట్టించుకోవట్లేదు” అని మనోజ్ పేర్కొన్నారు.

## ముంబై పేలుళ్ల సూత్రధారి రాణా అప్పగింత..స్పెషల్ ఫ్లైట్‌లో ఇండియాకు!



**హైదరాబాద్ పెన్ పవర్:**2008ముంబై పేలుళ్ల కీలక సూత్రధారి తావుర్ రానాను ఇండియాకు తీసుకొచ్చేందుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే రాణాను ఇండియాకు అప్పగించేందుకు అమెరికా ఒప్పుకుంది..రాణాను ఇండియాకు తీసుకొచ్చేందుక అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. బుధవారం (ఏప్రిల్9) రాత్రి లేదా గురువారం ఉదయం స్పెషల్ ఫ్లైట్ లో రాణాను ఇండియా తీసుకురానున్నట్లు అమెరికాలోని సీనియర్ ఇండియన్ సెక్యూరిటీ అధికారి స్పష్టం చేశారు. డీఐజీ స్థాయి గల %చీ×ూ% అధికారి నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ఇండియన్ ఏజెన్సీ టీం ఇప్పటికే అమెరికాకు చేరుకుంది. రాణా అప్పగింత ప్రాసెస్ అంతా పూర్తయింది.లీగల్ ఫార్మాలిటీస్, పేపర్ వర్క్ అంతా అయిపోయిందని అధికారులు తెలిపారు. రాణా ప్రస్తుతం లాస్ ఏంజిల్స్ లోని మెట్రో పాలిటన్ డిటెన్షన్ సెంటర్ లో ఉన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రాణాను ప్రత్యేక ప్రైవేట్ విమానంలో ఇండియాకు తీసుకున్నారు. ఇది ఇంధనంకోసం యూరప్ దిగనుంది. అనంతరం నేరుగా న్యూఢిల్లీకి చేరనుంది.

# ఏపీ భవన్ రేషన్ షాపులో మంత్రి నాదేండ్ల తనిఖీలు

**న్యూఢిల్లీ: పెన్ పవర్:**ఏపీ భవన్ లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో మంత్రి నాదెండ్ల మనోహర్ ఆకస్మిక తనిఖీలు జరిపారు. బియ్యం నాణ్యతను మంత్రి నాదెండ్ల మనోహర్, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ ,ఏపీ భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ పరిశీలించారు. బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై మంత్రి నాదెండ్ల మనోహర్ ఆగ్రహం వ్యక్తం చేసారు. పౌర సరఫరాల శాఖ పేరుతో ఇక్కడ బియ్యం షాపు నడిపిస్తున్నారు. వెంటనే షాపును సీజ్ చేయాలని అధికారులకు ఆదేశం ఇచ్చారు. అమ్మే బియ్యం లో నాణ్యత లేదు. 26 కేజీల బియ్యం బస్తా 25 కేజీలు మాత్రమే ఉంది. వేయింగ్ మిషన్ సైతం సరిగా పనిచేయడం లేదని అన్నారు. బియ్యంలో నూకల శాతం ఎక్కువగా ఉందని గమనించారు. కాకినాడకు చెందిన ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తికి 2021లో షాపు కేటాయించినట్లు తెలుస్తుంది. నెలలోగా ఏపీ పౌర సరఫరాల శాఖ తరపున రేషన్ స్టోర్ ను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. నాణ్యమైన బియ్యంతో పాటు, సరుకులను అందిస్తామని అన్నారు.

# కామారెడ్డి లో మరోసారి బట్ట బయలైన కల్తీకల్లు బాగోతం

**కామారెడ్డి, పెన్ పవర్:**కామారెడ్డి జిల్లాలో మరోసారి కల్తీకల్లు కలకలం రేపింది. గాంధారి మండలం గౌరారంలో కల్తీకల్లు తాగి 30 మంది అస్వస్థకు గుర య్యారు. అందులో ఆరుగు రి పరిస్థితి సీరియస్‌గా ఉంది. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

కామారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ ఐసీయూ లో ఆరుగురు బాధితులు చికిత్స పొందుతున్నారు. గౌరారం లోని కల్లు దుకా ణంలో కల్లు తాగిన వారు వింతగా ప్రవర్తిస్తున్నారు. కుస్తీ పోటీల సందర్భంగా గౌరారం గ్రామానికి చెందిన గ్రామస్తులు కల్లు తాగారు. కల్లు దుకాణం పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

మంగళవారం కూడా కామారెడ్డి జిల్లాలో కల్తీకల్లు కలకలం రేపిన విషయం తెలిసిందే. నస్రుల్లాబాద్ మండలం దుర్కి గ్రామం లోని ఓ కల్లు దుకాణంలో కల్తీకల్లు తాగిన 22 మంది వింతగా ప్రవర్తించారు. అందరూ పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తుండటంతో కుటుంబ సభ్యులు బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

బాధితుల్లో నస్రుల్లాబాద్ మండలంలోని అంకోల్, సంగెం, హాజీపూర్, దుర్కి గ్రామాలకు చెందిన వారు ఉన్నారు. ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో, నిజామాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కల్తీ కల్లు కేసు ఘటన వెలుగు చూడటంతో ఎక్సైజ్ అధికారులు కేసు నమోదు చేశారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

-కార్మిక సంఘాల నాయకుల పిలుపు

**హైదరాబాద్ పెన్ పవర్:**మే 20న దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మంథని పట్టణంలోని ఆర్కే ఫ్లెక్సీ ప్రింటింగ్ హాలులో కార్మిక సంఘాల నాయకులు ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కార్ మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం మీద పెద్దయెత్తున దాడిని పెంచారని స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాసీ కార్మికులకు ఉరితాలుగా మారిన నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మిక వర్గం పైన ముప్పేట దాడి చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మే 20న కార్మిక వర్గం సమ్మె సైరన్ మోగించనున్నాయని మంథని నియోజకవర్గ నలుమూలల నుండి కార్మిక వర్గం ఈ కార్యక్రమంలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ముదిరిన ప్రతీకార సుంకాల యుద్ధం.. అమెరికాపై 84 శాతం సుంకాలు విధించిన చైనా



**హైదరాబాద్ పెన్ పవర్:** చైనా, అమెరికా మధ్య ప్రతీకార సుంకాల యుద్ధం మరింత ముదిరింది. చైనాపై అమెరికా 104 శాతం ప్రతీకార సుంకాలు విధించడంపై డ్రాగన్ దేశం కూడా అంతే ధీటుగా బదులిచ్చింది. అమెరికా వస్తువులపై 84 శాతం ప్రతీకార సుంకాలను చైనా తాజాగా విధించింది. ఏప్రిల్ 10 నుంచి అదనంగా విధించిన ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని చైనా ఆర్థిక శాఖ వెల్లడించింది. చైనాపై 50% అదనపు టారిఫ్‌లు వేస్తామని అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ బెదిరించడంపై డ్రాగన్ దేశం మండిపడిన సంగతి తెలిసిందే. అగ్రరాజ్యం బెదిరింపులకు భయపడబోమని స్పష్టం చేసింది. తమను బ్లాక్‌మెయిల్ చేస్తున్నదని, కానీ తాము లొంగబోమని తేల్చి చెప్పింది. తమ దేశ ప్రయోజనాలు, హక్కులను కాపాడుకునేందుకు తుది వరకూ పోరాడతామని తెలిపింది. చైనాపై 20 శాతం వసూలు చేస్తున్న టారిఫ్?లకు ట్రంప్ ఇటీవల 34 శాతం ప్రతీకార టారిఫ్ విధించారు. దీనికి కౌంటర్?గా చైనా కూడా 34% ప్రతీకార సుంకాలు విధించింది. దీనిపై మండిపడ్డ ట్రంప్?.. చైనాపై అదనంగా మరో 50% శాతం టారిఫ్‌లు విధించారు. దీంతో.. చైనా నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువులపై మొత్తం 104% పన్ను పడింది. "అమెరికా తప్పు మీద తప్పు చేస్తున్నది. మరోసారి తన బ్లాక్‌మెయిలింగ్ బుద్ధిని బయటపెట్టుకున్నది. టారిఫ్‌ల విషయంలో అమెరికా ఇలాగే పట్టుబడితే.. మేం చివరి వరకు పోరాడతాం. మాపై పన్నులు విధించేందుకు అమెరికా చర్యలు తీసుకుంటే.. మా దేశ ప్రయోజనాలు, హక్కులను కాపాడుకునేందుకు మేం ప్రతీకార సుంకాలు విధించేందుకు చర్యలు తీసుకుంటం" అని చైనా వాణిజ్య శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. చైనాపై అమెరికా విధించిన ప్రతీకార సుంకాలు ఏకపక్షమని మండిపడింది. తమ దేశ సార్వభౌమాధికారం, భద్రత, అభివృద్ధి, ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే తాము ప్రతీకార సుంకాలు విధించామని స్పష్టం చేసింది.

# హైదరాబాదీలకు షాక్.. డొమెస్టిక్ సిలిండర్ల రేటు మెట్రో నగరాల్లోనే టాప్.. మనకే ఎందుకట్ల?




**హైదరాబాద్ పెన్ పవర్:** రెండు రోజుల కిందట కేంద్ర ప్రభుత్వం దేశంలో డొమెస్టిక్ అవసరాలకు ఉపయోగించే ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల రేట్లను పెంచుతున్నట్లు ప్రకటన చేసింది. ఈ క్రమంలో ఒక్కో సిలిండర్ రేటు దేశవ్యాప్తంగా రూ.50 చొప్పున పెరిగిన సంగతి తెలిసిందే. దీంతో 2025లో తొలిసారిగా గృహ వినియోగదారులు వాడే సిలిండర్ల రేట్లు పెంచటం హైదరాబాదీలపై ఎక్కువ భారీగాన్ని మోపింది.ప్రస్తుతం దేశంలోని వివిధ మెట్రో నగరాల కంటే హైదరాబాదులో సామాన్యులు ఉపయోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల రేటు అత్యధికంగా ఉండటం గమనార్హం. వివిధ నగరాల్లోని పెరిగిన రేట్లను పరిశీలిస్తే.. హైదరాబాదులో రూ.905, కలకత్తాలో రూ.879, చెన్నైలో రూ.868, బెంగళూరులో రూ.855, ఢిల్లీలో రూ.853గా ఇవి ఉన్నాయి. అయితే హైదరాబాదులో మిగిలిన చోట్ల కంటే 14.2 కేజీల డొమెస్టిక్ లిసిండర్ ధర ఎందుకు ఎక్కువగా ఉందనే అనుమానం అందరిలోనూ ఉంది. వాస్తవానికి దేశవ్యాప్తంగా సిలిండర్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం ఒకే మ్మొత్తంలో చేపట్టినప్పటికీ.. వివిధ నగరాలు, రాష్ట్రాల్లో మాత్రం ధరల్లో వ్యత్యాసం కొనసాగుతోంది. ఈ తేడాలకు అసలు కారణం స్థానిక ప్రభుత్వాలు విధించే పన్నులు, రవాణా ఖర్చులే కారణం. తెలంగాణలోని అదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో గ్యాస్ సిలిండర్ ధరలు అత్యధికంగా రూ.930 వద్ద ఉండగా.. దీని తర్వాత అత్యధిక రేటు మాత్రం నిజాంబాద్ లో రూ.928 వద్ద ఉంది.

**కేంద్ర మంత్రి ఏమన్నారంటే..**

పెట్రోలియం మరియు సహజ వాయువు మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఏప్రిల్ 8 నుండి అమలులోకి వచ్చేలా సబ్సిడీ మరియు సబ్సిడీ లేని డొమెస్టిక్ సిలిండర్‌పై రూ.50 పెంచినట్లు సోమవారం ప్రకటించారు. దీంతో పీఎం ఉజ్వల యోజన కింద సబ్సిడీ సిలిండర్ రేటు రూ.500 నుంచి రూ.550కి పెరగగా.. సాధారణ వినియోగదారులు ఉపయోగించి సిలిండర్ రేటు రూ.803 నుంచి రూ.853కి పెరిగింది. ఇండియా వినియోగిస్తున్న ఎల్పీజీలో 60 శాతం దిగుమతి చేసుకుంటున్నందున అంతర్జాతీయ మార్కెట్లలో వచ్చే మార్పుల ప్రభావం ధరలపై ఉంటుంది.

# దేశ ఆర్థిక వ్యవస్థకు మెన్నుముక లాంటిది ఏంఎస్ఏంఈ సెక్టార్

హైదరాబాద్ పెన్ పవర్:
దేశ ఆర్థిక వ్యవస్థకు మెన్నుముక లాంటిది ఏం ఎస్ ఏం ఈ సెక్టార్ అని ఏం ఎస్ ఏం ఈ రంగంలో భాగంగా ఎలాంటి పూచీకత్తు లేకుండా ముద్ర లోన్లను ప్రవేశపెట్టారు.దేశంలో అత్యధిక కుటుంబాలు జీవిస్తున్నది ఏం ఎస్ ఏం ఈ సెక్టార్ పై ఆధారపడే.ఈ రంగమే జీడీపీలో ప్రధానపాత్ర పోషిస్తుందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు . బుధవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ గారు దేశం, ధర్మం, డెవలప్మెంట్ అంశాలతో పరిపాలన అందిస్తున్నారని, దేశంలో మోదీ ప్రభుత్వంలో 52 కోట్ల మంది చిన్న పారిశ్రామికవేత్తలకు రూ. 32 లక్షల కోట్లు సెబీ బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయడంతో కోట్లాది మంది ఉపాధి పొందడంతో పాటు మరికొంత మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదిగారు.ఈ రుణాల్లో 55% మేర ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు లబ్ది చేకూరింది.కాంగ్రెస్ పార్టీ 71 సంవత్సరాల పాలనలో ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసింది. మోదీ గారు మాత్రం శక్తీకరణ చేస్తున్నారు.ముద్ర లోన్ల ద్వారా 22-31% మైనారిటీ వర్గాలు లబ్ది పొందాయి. బీజేపీ అంటే సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్.కుల, మతాలకు అతీతంగా భారతీయులే ప్రథమంగా భావించేలా పాలన సాగుతోంది.ముద్రలోన్ల ద్వారా మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. ఉదాహరణకు బుట్టలు అల్లడం, గన్నీ బ్యాగ్స్ తయారీ, ఇంటివద్దే వంటకాలు తయారీ, పండ్ల, కూరగాయల దుకాణాలు, ఎంబ్రాయిడరీ, బ్యూటీ పార్లర్లు మొదలైన రంగాల్లో ఎదుగుతున్నారు.విశ్వకర్మ యోజనతో దేశవ్యాప్తంగా 18 సంప్రదాయ వృత్తుల వారిని ప్రోత్సహిస్తున్నారు. వారికి 15 రోజుల శిక్షణ, రూ. 15,000 విలువైన టూల్ కిట్, రూ. 1 లక్ష వరకు రుణ సబ్సిడీ లభిస్తోంది.తెలంగాణలో 4 లక్షల మంది ఈ పథకానికి దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటివరకు 40 వేల మందికి శిక్షణ, టూల్ కిట్, రుణ సబ్సిడీ లభించింది.అయితే రెండున్నర లక్షల దరఖాస్తులపై వెరిఫికేషన్ చేపట్టకుండా, ఈ పథకం అమలు అడ్డుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం సైంధవుడిలా ప్రవర్తిస్తోంది.కేంద్రం అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ స్కీమ్, విశ్వకర్మ యోజనను తెలంగాణలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.వక్ఫ్ సవరణ చట్టంతో ముస్లిం సామాజిక వర్గాల్లో విశ్వాసాన్ని పెంచారు. వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లిం వర్గాల్లో విశ్వాసాన్ని పెంపొందించారు. ప్రతిపక్షాలు పార్లమెంటులో విఘాతం కలిగించేందుకు యత్నించినా, పస్మందా వర్గాలు, ముస్లిం మహిళలు మోదీకి మద్దతు పలికి నీరాజనం పలికారు.దేశంలో 75 వేల ఎకరాల వక్ఫ్ భూమిలో 75% కబ్జా అయ్యాయి. హైదరాబాదులో ప్రైవేట్ హాస్పిటల్స్, ఫంక్షన్ హాల్స్, మెడికల్ కాలేజీలు వక్ఫ్ బోర్డు యాజమాన్యాలు, మెంబర్లు, ముతావల్లీలు, బడా నేతలు చేతుల్లో ఉన్నాయి.వక్ఫ్ బోర్డులో అధికంగా బడా నేతలు, వ్యాపారులు, కాంగ్రెస్ నాయకులు భూములు కబ్జా చేసినట్లు ఆరోపణలున్నాయి.ప్రపంచంలో వక్ఫ్ ఆస్తులు అత్యధికంగా భారతదేశంలోనే ఉన్నాయి. కానీ ఏటా రావాల్సిన కనీస రూ. 12,000 కోట్ల ఆదాయానికి బదులుగా కేవలం రూ. 163 కోట్లు మాత్రమే వస్తున్నాయి. అంటే దాదాపు 11 వేల కోట్లు వక్ఫ్ ఆస్తులను సిండికేట్ గా దండుకున్నది బోర్డు మెంబర్లు, బడా నేతలే.ప్రపంచంలో వక్ఫ్ కు అత్యంత ఆస్తులు ఉన్నది భారత దేశంలోనే. సౌదీ అరేబియా, టర్కీ, ఇరాక్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఇండోనేషియాలాంటి పెద్ద ముస్లిం దేశాల్లో కూడా భారతదేశంలో ఉన్నంత వక్ఫ్ ఆస్తులు ఎక్కడా లేవు.2005 అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ సచార్ కమిటీ ముస్లింల ఆర్థిక, సామజిక, విద్య ఎదుగుదల విషయంలో అధ్యాయానికి ఏర్పాటు చేసిన కమిటీ.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం భారత దేశం మొత్తం లో కోర్టులకు పర్యవేక్షణకు అవకాశం లేని ఏకైక చట్టంగా వక్ఫ్ బోర్డును చేసింది.అందుకే, నరేంద్ర మోదీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని తీసుకొచ్చింది.నివల్ల తమిళ నాడు లోని ఒక గ్రామం ( తిరుచనాతీరు ) మొత్తం వాక్ఫ్ ఆస్తి అని ప్రకటించారు.సూరత్ లోని మునిసిపల్ కార్పొరేషన్ బిల్డింగ్ , ఆవరణ మొత్తం తమదేనని వక్ఫ్ ప్రకటించింది.సూరత్ లోని శివ శక్తి సొసైటీ లో రెండు ప్లాట్లు వక్ఫ్ వేసని ప్రకటించారు.తిరుచానూరులో 600 ఎకరాలు, బెంగళూరు లో 600 ఎకరాలు, విజయపురి జిల్లా కర్ణాటకలో 1500 ఎకరాలు, కర్ణాటక దత్తపీట్ మందిర్ , కర్నాటక ఒక ఆలయానికి చెందిన 600 ఎకరాలు , కేరళ లోని క్రిస్టియన్ మిషనరీస్ ఆస్తులు.. ఇలా 2013 లో 9.4 లక్షల ఎకరాలు ఉన్న వక్ఫ్ ఆస్తులను వివిధ రాష్ట్రా లలో 36 లక్షల ఎకరాలు ప్రభుత్వ, ప్రైవేట్ భూమి వక్ఫ్ ఆస్తులు అని ప్రకటించి ఒక మహా లిటిగేషన్ అవతారమెత్తింది.నున్న అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం.వక్ఫ్ బోర్డు పేరిట బడా నేతలు, మతావల్లీలు ఆస్తులను కబ్జా చేశారో.. వారిపైన చట్టపరంగా చర్యలు తీసుకుంటుంది. తెలంగాణ టైగర్ ఆలే నరేంద్ర వర్ధంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులరపించారు.

# సాగర్ భద్రత అంశంపై బీఆర్ఎస్ నిరసన




నల్గొండ పెన్ పవర్:
నల్గొండ జిల్లాలో నాగార్జున సాగర్ డ్యాం భద్రతపై రాజకీయ దుమారం లేస్తుంది. ప్రాజెక్ట్ భద్రతను ఆంధ్రప్రదేశ్కు చెందిన భద్రతా విభాగాలకు అప్పగించడం వివాదానికి తెరలేపింది.ఈ నిర్ణయాన్ని తెలంగాణ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. నాగార్జునసాగర్ ప్రధాన డ్యాం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు.డ్యాం భద్రతను ఏపీ పోలీసులకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ నల్ల జెండాలతో ఆందోళన నిర్వహించారు.ఇది తెలంగాణ హక్కులను కాలరాయడమేనని బీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్ట్ తెలంగాణ భూభాగంలో ఉన్నందున, దాని భద్రతా బాధ్యత పూర్తిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికే చెందాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం జల శక్తి వనరుల శాఖ ఏకపక్షంగా తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని బీఆరెస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

## భారత నావికాదళం కోసం ఫ్రాన్స్ నుంచి 26 రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాలను కొనుగోలు

న్యూ ఢిల్లీ ఏప్రిల్ 9 పెన్ పవర్:భద్రతా వ్యవహారాలపై క్యాబినెట్ కమిటీ(సీసీఎస్) భారతదేశంలోనే అతిపెద్ద ఫైటర్ జెట్ ఒప్పందాన్ని ఆమోదించింది. భారత నావికాదళం కోసం ఫ్రాన్స్ నుంచి 26 రాఫెల్ మెరైన్ యుద్ధ విమానాలను కొనుగోలు చేయడానికి అనుమతి ఇచ్చింది. రూ. 63,000 కోట్ల అగ్రిమెంట్‌పై త్వరలో ఇరు దేశాల ప్రతినిధులు సంతకాలు చేయనున్నారు. ఈ ఒప్పందంలో 22 సింగిల్-సీటర్, నాలుగు ట్విన్-సీటర్ రాఫెల్ మెరైన్ జెట్లు ఉన్నాయి. ఒప్పందంపై సంతకం చేసిన ఐదు సంవత్సరాల తర్వాత రాఫెల్ %వీ% జెట్ల డెలివరీలు ప్రారంభమవుతాయని తెలుస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసు.. ప్రభాకర్ రావు పాస్‌పోర్టు రద్దు

హైదరాబాద్ ఏప్రిల్ 9 పెన్ పవర్: తెలంగాణలో పెను ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబి మాజీ చీఫ్ ప్రభాకర్ రావు పాస్‌పోర్టును పాస్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా రద్దు చేసింది. ఆయనపై రెడ్ కార్నర్ నోటీసులతో అథారిటీ ఈ నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా ప్రభాకర్ రావును ఇండియాకు రప్పించేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తన ఆరోగ్యం బాగోలేదని.. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నానని, ఇండియాకు రాలేనని తప్పించుకునే ప్రయత్నిస్తుండటంతో.. తెలంగాణ పోలీసులు, కేంద్ర ప్రభుత్వం, యూఎస్ కాన్సులేట్ సహాయంతో ప్రభాకర్ రావును ఇండియాకు తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.కాగా, ఈ కేసులో ఏ6గా ఉన్న శ్రవణ్ రావు మంగళవారం సిట్ అధికారులు విచారించారు. గత ఎన్నికల సందర్భంగా శ్రవణ్ రావు వాడిన రెండు ఫోన్లను స్వాధీనం చేసుకున్న సిట్ అధికారులు.. సెల్ ఫోన్‌లలోని సమాచారం ఆధారంగా ప్రశ్నించారు.

## మే 18న తెలంగాణ గోశాలల నిర్వహణ గోపోషకుల సదస్సు

హైదరాబాద్ పెన్ పవర్:మానవజాతి మనుగడకు,వారు ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపడంలో గోవులు కీలకమైన పాత్ర వహిస్తాయని మాత నిర్మలానంద యోగ భారతి పేర్కొన్నారు. సోమాజిగూడ,ప్రెస్ క్లబ్ లో విజయ రామారావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మే 18న లక్డికాపూల్, ఖైరతాబాద్ లోని శ్రీ వాసవి సేవా కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో గోవులను పోషిస్తున్న గోశాలల నిర్వాహకులు,గోపోషకుల సదస్సు నిర్వహించనున్నామని తెలిపారు. పంచ గవ్యాలతో మానవులకు ఎలాంటి రోగాలు రాకుండా ప్రకృతి సిద్ధంగా ఆరోగ్యంగా జీవించడం ఎలా, తెలంగాణ రాష్ట్రంలో గోవులను ఎలా సంరక్షించుకోవాలి, మానవుడి మనుగడ గోవుల ప్రాముఖ్యత తదితర అంశాలపై ఈ సదస్సులో చర్చించి భవిష్యత్తులో గో రక్షణపై అనేక తీర్మానాలు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్కరాజు విద్యారావ్,కోటి శ్రీధర్, జస్వంత్ పటేల్,వాసుదేవాయ ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## ముంబై పర్యటనలో మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ఏప్రిల్ 9 పెన్ పవర్::** పర్యాటక రంగంలో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా ఏప్రిల్ 10న ముంబైలో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటించనున్నారు. ముంబై పోవై లేక్ లో ( 8 నుంచి 10వ తేదీ వరకు) జరుగుతున్న 20వ దక్షిణాసియా హెూటల్ ఇన్వెస్ట్మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొననున్నారు. ఇన్వెస్టర్లకు మెరుగైన రాయితీలు కల్పించి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి జూపల్లి భరోసా కల్పించనున్నారు. తెలంగాణ నూతన పర్యాటక పాలసీతో పాటు ఎకో, టెంపుల్, మెడికల్ టూరిజంలో ఉన్న అవకాశాలను మంత్రి వివరించనున్నారు. ఆతిథ్య రంగంలో పెట్టుబడుల అవకాశాలను వివరించి ఇన్వెస్టర్లను తెలంగాణకు మంత్రి జూపల్లి ఆహ్వానించనున్నారు. పర్యాటక రంగంలో రూ. 15 వేల కోట్ల పెట్టుబడులను సమీకరించడం.. తద్వారా 3 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సందర్భంగా తెలిపారు.

## ఆర్ఎంపీ డాక్టర్ కి దేహశుద్ధి చేసిన స్థానికులు

**పార్వతీపురం మన్యం: పెన్ పవర్:** పార్వతీపురం పట్టణంలో వసంత కుమార్ హాస్పటల్ లో పైల్స్ సమస్యలకు వైద్యం చేసే సర్కార్ అనే ఆర్ఎంపీ డాక్టర్ హాస్పటల్ చుట్టు పక్కల నివసిస్తున్న స్థానికుల మహిళల అసభ్య కరమైన వీడియోలు తీశాడనే కారణంగా స్థానికులు ఆర్ఎంపీ డాక్టర్ కు దేహశుద్ధి చేసారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారీగా తగ్గనున్న బ్యాంక్ వడ్డీ రేట్లు

**ముంబై, ఏప్రిల్ 9:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేశ ప్రజలకు భారీ శుభవార్త చెప్పింది, రెపో రేట్‌లో 25 బేసిస్ పాయింట్ల (0.25 శాతం) కోతను ప్రకటించింది. దీంతో, రెపో రేటు ఇప్పుడు 6.25 శాతం నుంచి 6.00 శాతానికి తగ్గింది. ఈ నిర్ణయం బ్యాంక్ లోన్‌లను మరింత చవకగా మారుస్తుంది. అంటే, వడ్డీ రేట్లు తగ్గుతాయి. ద్రవ్య విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ? వెల్లడించారు. 2025 సంవత్సరంలో, కేంద్ర బ్యాంక్, రెపో రేటును తగ్గించడం ఇది వరుసగా రెండోసారి. దీనికి ముందు, ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన %=దీ× వీూజ% సమావేశంలోనూ రెపో రేట్‌లో 25 బేసిస్ పాయింట్లు లేదా 0.25 శాతం కోత విధించారు. ఆ సమయంలో, రెపో రేటు 6.50 నుంచి 6.25 శాతానికి తగ్గింది. ప్రకటించిన కోతతో అది 6.25 శాతం నుంచి 6 శాతానికి దిగి వచ్చింది. మనకు ఏదైనా అవసరం వచ్చినప్పుడు బ్యాంక్ నుంచి లోన్ తీసుకుంటాం. ప్రతిగా వడ్డీతో కలిపి తిరిగి చెల్లిస్తాం. అదేవిధంగా, బ్యాంక్‌లు కూడా తమ అవసరాల కోసం భారతీయ రిజర్వ్ బ్యాంక్ నుంచి రుణాలు తీసుకుంటాయి. ఈ రుణంపై బ్యాంకులు రిజర్వ్ బ్యాంకుకు వడ్డీ చెల్లించాలి. ఈ వడ్డీ రేటునే రెపో రేటు అంటారు. సింపుల్‌గా చెప్పాలంటే, బ్యాంకులకు ఇచ్చే రుణాలపై వసూలు చేసే వడ్డీనే రెపో రేట్ అని పిలుస్తారు. రెపో రేట్ తగ్గితే, బ్యాంక్‌లపై భారం తగ్గుతుంది. అంటే, రెపో రేట్‌లో కోత వల్ల బ్యాంకులు నుంచి తక్కువ వడ్డీ రేటుకు రుణాలు పొందుతాయి. తమ ఖాతాదార్లకు కూడా తక్కువ వడ్డీ రేటుకు రుణాలు ఇస్తాయి. ఫైనల్‌గా, రెపో రేటు తగ్గితే ప్రజలకు తక్కువ వడ్డీ రేట్లకు బ్యాంక్ లోన్‌లు లభిస్తాయి. అదే సమయంలో, రెపో రేటు పెరిగితే బ్యాంకులు అధిక వడ్డీ రేట్లకు రుణాలు ఇస్తాయి. కాబట్టి, బ్యాంక్ వడ్డీ రేట్ల విషయంలో ఆర్‌బీఐ రెపో రేటును ఒక బెంచ్‌మార్క్‌గా అర్థం చేసుకోవాలి. రెపో రేటు తగ్గినప్పుడు, రెపో రేట్‌తో లింక్ అయి ఉండే గృహ రుణం, కారు రుణం, వ్యక్తిగత రుణాలపై వడ్డీ తగ్గుతుంది. వడ్డీ రేటు తగ్గడం వల్ల అది %జువీ×%పై ప్రభావం చూపుతుంది %డ% సామాన్య ప్రజలు నెలనెలా చెల్లించాల్సిన %జువీ×% మొత్తం తగ్గుతుంది.

# గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకోవాలి

## బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులు: సీఎం రేవంత్ రెడ్డి




**అహ్మదాబాద్: పెన్ పవర్:** అహ్మదాబాద్ సీడబ్ల్యూసీ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ల గడ్డపైన, సబర్మతీ నది ఒడ్డున రెండు రోజులుగా మనం మేధో మదన (చింతన్ బైఠక్) సదస్సు జరుపుకుంటున్నాం. అధికారం చేపట్టిన తర్వాత దేశంలో మోదీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతీ ఒడ్డున మనం ఇక్కడ సమావేశమయ్యామని అన్నారు. గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో మనం ప్రయత్నిస్తున్నాం. గాడ్సే ఆలోచన విధానాన్ని దేశంలో వ్యాపింపజేసేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గాడ్సే వారసుల ఆలోచన ధోరణిని అడ్డుకునేందుకు గాంధీ కుటుంబ సభ్యులు, రాహుల్ గాంధీ మిత్రులు, దేశ నలుమూలల ఉన్న ప్రతి ఒక్కరూ మోదీకి వ్యతిరేకంగా పోరాడాలి. మోదీ రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చారు.. వాటికి వ్యతిరేకంగా రైతులు 14 నుంచి 15 నెలలు ధర్నాలు చేసినా చర్చలకు రాలేదు. మోదీ మణిపూర్లో మంటలు రాజేశారు.. దేశ మూల వాసుల జీవన హక్కును కాలరాసే ప్రయత్నం మోదీ చేశారు. మరో వైపు, కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. కుల గణన, రైతు రుణ మాఫీ, యువతకు ఉద్యోగాల కల్పన, మహిళల సంక్షేమంపై ఆయన వాగ్దానాలు చేశారు. పాదయాత్రలో భాగంగా తెలంగాణకు వచ్చినప్పుడు కుల గణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి రాహుల్ గాంధీ హామీలు ఇచ్చారు.. రాహుల్ గాంధీ వాగ్దానం మేరకు ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన పది నెలల్లోనే 25 లక్షల కుటుంబాలకు రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశామని అన్నారు.

మేం తెలంగాణలో కుల గణన చేసి చూపించాం. కుల గణనపై రాహుల్ గాంధీ లోక్సభలో మాట్లాడాతారనే భయంతో ఆయనకు లోక్సభలో మోదీ మైక్ ఇవ్వ లేదు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదకొండు సంవత్సరాలు దాటిపోయింది.. ఈ లెక్కన 20 కోట్లకు పైగా ఉద్యోగాలు ఇవ్వాలి. మోదీ, అమిత్ షాకు ఇద్దరికే ఉద్యోగాలు వచ్చాయి...ప్రతి ఏటా 2 కోట్ల యువకులకు ఉద్యోగాలు రాలేదు. దేశంలోని మూలమూలన ఉన్న గాంధేయవాదులు మోదీ వ్యతిరేక పోరాటంలో రాహుల్గాంధీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. గాంధీ ఆలోచనధారతో ఉన్న మనమంతా గాడ్సే వారసులను, మోదీని ఓడించాలి. రైతులు, యువత, మహిళల కోసం సీడబ్ల్యూసీలో సాగిన చర్చలపై ఆశతో నేను ఇక్కడి నుంచి వెనక్కు వెళుతున్నా. తెలంగాణలో మేం బీజేపీకి అవకాశం ఇవ్వం... గుజరాత్ గడ్డపై నుంచి నేను చెబుతున్నా.. మేం నిజాం ప్రభుత్వం కింద ఉన్నప్పుడు జవహర్లాల్ నెహ్రూ నాయకత్వంలో వల్లభభాయ్ పటేల్ నేతృత్వంలో మాకు స్వాతంత్ర్యం వచ్చింది. అందుకే గుజరాత్ ప్రజలతో, వల్లభాయ్ పటేల్ వారసులతో మా తెలంగాణ ప్రజలకు సంబంధం ఉందని అన్నారు.

గాంధీజీ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దండి సత్యాగ్రహంతో పాటు 30 ఏళ్ల పాటు అనేక పోరాటాలు చేశారు.. .కానీ బ్రిటిష్వాళ్లు ఎప్పుడూ గాంధీజీ మీద లాఠీ ప్రయోగం చేయలేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఆరు నెలల్లోనే గాడ్సే వారసులు గాంధీజీపై తుటా పేల్చి ఆయనను హత్య చేశారు. బ్రిటిషర్ల కంటే బీజేపీ నాయకులు ప్రమాదకారులు... బ్రిటిషర్లను దేశం నుంచి తరిమికొట్టినట్లే రాహుల్ గాంధీ నాయకత్వంలో మనమంతా బీజేపీని దేశం నుంచి తరిమికొట్టాలని అన్నారు.

# హయత్ నగర్ లో నిన్న భార్య ఆత్మహత్య.. రక్తపు మడుగులో భర్త మృతదేహం

**హయత్ నగర్ ఏప్రిల్ 9 పెన్ పవర్:** : రంగారెడ్డి జిల్లా హయత్ నగర్ లో వ్యక్తి మృతదేహం లభ్యమైంది. రిలయన్స్ డిజిటల్ షోరూమ్ వద్ద రక్తం మడుగులో మృతదేహం పడి ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. హయత్ నగర్ లోని ముదిరాజ్ కాలనీకి చెందిన నగేష్ గా పోలీసులు గుర్తించారు. నగేష్ ను హత్య చేసి మృదేహాన్ని పడేశారా? లేదా అక్కడే హత్య చేశారా లేక ఆత్మహత్య చేసుకున్నాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుడి తలకు, చేతులకు, కాళ్లకు కత్తి గాయాలు ఉన్నాయని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో తేలింది. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. పోలీసులు క్లూస్ టీమ్ తో దర్యాప్తు చేస్తున్నారు. నగేష్ భార్య శిరీష మంగళవారం ఆత్మహత్య చేసుకుంది. భార్య ఆత్మహత్య చేసుకోవడంతో భర్త నగేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల అదుపులో ఉన్న నగేష్ ను రాత్రి జామీను మీద బంధువులు బయటికి తీసుకొచ్చారు. శిరీష ఆత్మహత్యతో భర్త నగేష్ పై మృతురాలు బంధువులు దాడి చేయడంతో చనిపోయాడా? లేక భార్య ఆత్మహత్యతో నగేష్ ఆత్మహత్యా చేసుకున్నాడా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. శరీరంపై గాయాలు ఉండడంతో హత్య చేసి ఉంటారని అనే అనుమానాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కోసమే జాబ్ మేళా



**జయశంకర్ భూపాలపల్లి: పెన్ పవర్:**నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలోని సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులు, జాబ్ మేళా నిర్వహించే టాస్క్ కంపెనీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఈ నెల 26 న నిర్వహించే మెగా జాబ్ మేళా కార్యక్రమ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా

శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో టాస్క్ కంపెనీ నిర్వహిస్తున్న జాబ్ మేళా లో ప్రముఖ కంపెనీలు పాల్గొంటు న్నట్లు తెలిపారు. 700 కంపెనీలు పాల్గొంటున్న ఈ జాబ్ మేళా లో 10 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ నెల 26వ తేదీన నిర్వహించే జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈ జాబ్ మేళా కార్యక్రమంపై గ్రామ గ్రామాన విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈనెల 26 వ తేదీన జిల్లా కేంద్రంలోని పుష్ప గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే జాబ్ మేళా కు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరవుతారని తెల్పారు. క్యూ ఆర్ కోడ్ లో దరఖాస్తు ఉంటుందని విద్యార్హతలు ప్రకారం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. క్యూ ఆర్ కోడ్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు 26వ తేదీన నిర్వహించే జాబ్ మేళా స్టాళ్లలో నమోదు చేసుకోవాలని తెలిపారు.

10 వతరగతి నుండి డిగ్రీలు, పిజీలు ఇతర పై చదువులు చదువుకున్న నిరుద్యోగ యువత కు గొప్ప అవకాశమని అన్నారు. మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు, పోలీస్ శాఖ సమన్వయంతో అవగాహన కల్పించాలని సూచించారు.వేసవిని దృష్టిలో ఉంచుకొని అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. మందులు, ఓ ఆర్ ఎస్ అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతి, యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళా కార్యక్రమంపై గ్రామ స్థాయిలో అధికారులు నిరుద్యోగ యువతను గుర్తించి వారి పూర్తి బయో డేటా నివేదిక తయారు చేయాలని తెలిపారు. అట్టి జాబితా మేరకు అర్హతలు బట్టి వారికి అవకాశాలు కల్పనకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

జాబ్ మేళా రిజిస్ట్రేషన్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ పై యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. క్యూ ఆర్ కోడ్ జాబ్ మేళాలో నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున పాల్గొనేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అదే రోజున నియమక ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు.

ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ నిరుద్యోగ ఈ జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెడు వ్యసనాలకు బానిస కాకుండా యువత కు ఈ జాబ్ మేళా ద్వారా ఉపాధి లభిస్తుందని తెలిపారు. దూరం అని కాకుండా ఎక్కడ అవకాశం వస్తే ఆ జిల్లాకు వెళ్లాలని, నేను కలెక్టర్ ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడ ఉద్యోగం చేస్తున్నామని అన్నారు. యువతి ,యువకులు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ శాఖ ద్వారా కూడా పెద్ద ఎత్తున జాబ్ మేళా పై ప్రచారం కల్పిస్తామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కేటీపీఎస్ సీఈ శ్రీ ప్రకాష్, సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి రఘు, టాస్క్ ప్రతినిధి ప్రదీప్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోంది

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం



**హైదరాబాద్ ఏప్రిల్ 9 పెన్ పవర్:** జీఎస్డీపీ, తలసరి వృద్ధి రేటులో తెలంగాణ అట్టడుగున నిలవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ వేసిన ఆర్థిక పునాదులను కాంగ్రెస్ సర్కార్ ధ్వంసం చేస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. జీఎస్డీ వృద్ధిరేటు గుండు సున్నాగా నమోదు కావడంతో ఆయన ధ్వజమెత్తారు.సన్నాసి ఢిల్లీ పార్టీలను నమ్మితే.. తెలంగాణ బతుకు సున్నా అని మరోసారి రుజువుచేసిన సందర్భమిది అని కేటీఆర్ పేర్కొన్నారు. తెలివి లేని దద్దమ్మను గద్దెనెక్కిస్తారు.. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తారు.. కోట్లాది మంది జీవితాలతో చెలగాటమాడతారు అని కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు.ఆర్థిక వృద్దిలో అగ్రభాగాన ఉన్న రాష్ట్రాన్ని పాతాళానికి పడేసిన ఈ పాపం క్షమించరానిది. టూరిస్టు పార్టీలను నమ్మితే జరిగే విధ్వంసమిది.. విజన్ లేనోళ్ల చేతిలో రాష్ట్రాన్ని పెడితే జరిగే వినాశనమిది. నాటి పదేళ్ల దార్శనిక పాలనకు.. నేటి దగుల్బాజీ విధానాలకు మధ్య తేడాను నాలుగు కోట్ల సమాజం నిశితంగా గమనిస్తోంది. ఇక జీవితంలో ఈ ఢిల్లీ పార్టీలను తెలంగాణ నమ్మదు.. మళ్లీ ఎప్పటికీ మోసపోదు అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# వైసీపీ నాయకులపై భగ్గుమన్న టిడిపి నాయకులు..

**హైదరాబాద్ పెన్ పవర్:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు కొలిమిగుండ్ల మండల టిడిపి కన్వీనర్ మూలే రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మీరెడ్డి, జయలక్ష్మి రెడ్డి, కృష్ణ రంగారెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి కలిసి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్ల భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆరోపణలు చేయడం తగదని టిడిపి నాయకులు అన్నారు. గత ఐదు సంవత్సరాలలో వైసిపి కార్యకర్తలను పట్టించుకోకుండా కొలిమిగుండ్ల మండలంలో ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం వారితో కుమ్మక్కై లబ్ధి పొంది అధికారం కోల్పోయిన తర్వాత వైసీపీ కార్యకర్తలపై ఎక్కడలేని ప్రేమ కాటసాని రామిరెడ్డి కి పుట్టిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇంకా వైసీపీ వారే ఫ్యాక్టరీలలో కాంట్రాక్టు పనులు చేసుకుంటున్నారని మా బీసీ జనార్దన్ రెడ్డి మంచితనం వల్లనే ఇంకా వైసీపీ నాయకులు పరిశ్రమలలో లబ్ధి పొందుతున్నారని, గత వైసిపి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎర్రబోతుల వెంకటరెడ్డి కుటుంబం, మరియు మండలంలో మండల నాయకులు ఒకరు ఇద్దరు తప్ప గ్రామస్థాయిలో నాయకులు గాని కార్యకర్తలు గాని ఎవరు లబ్ధి పొందలేదని మా నాయకుడు బిసి జనార్దన్ రెడ్డి ద్వారా ప్రతి గ్రామ స్థాయి నాయకుడు లబ్ధి పొందుతున్నారని గత వైసీపీ ప్రభుత్వంలో పరిశ్రమలలో కూడా ఎక్కడ నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చిన దాఖలాలు లేవని కొలిమిగుండ్ల మండల టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పై బగ్గుమన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు శివరామిరెడ్డి, ఇటిక్యాల శివారెడ్డి, కొండారెడ్డి, గొంగటి నారాయణరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేణిగుంట కాట్పాడి రైల్వే లైన్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వహించిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు ఆమోదం తెలిపింది.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో దేశంలోని అన్ని రాష్ట్రాలకు సంబంధించిన అనేక ప్రాజెక్టులపై చర్చించి వాటికి అనుమతులిచ్చారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రాజెక్టులకు పెద్దపీట వేసింది కేంద్రం.

ఇందులో భాగంగా ఎప్పుడు నుంచో పెండింగ్‌లో ఉన్న రేణిగుంట కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్ట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేణిగుంట కాట్పాడి రైల్వే లైన్ డబ్లింగ్ ప్రాజెక్ట్ కోసం కేంద్రం రూ.1,332 కోట్ల భారీ నిధులను మంజూరు చేసింది. ఈ సందర్భంగా ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు.

ఈ ప్రాజెక్టు వల్ల తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట వంటి ప్రముఖ యాత్రా క్షేత్రాలకు వచ్చే లక్షలాది భక్తులకు ప్రయోజనం కలగనుందని.. అలాగే తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య రంగాలలో హబ్ లుగా ఉండడం వల్ల స్థానికులకు, విద్యార్థులకు, రోగులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు అందనున్నాయి.

ఇక ఈ ప్రాజెక్టులో భాగంగా 17 మేజర్ వంతెనలు, 327 మైనర్ వంతెనలు, 7 పై వంతెనలు, 30 అండర్‌పాస్ వంతెనలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఈ డబ్లింగ్ పనులు పూర్తి అయితే, రోడ్డుమార్గం మీద రద్దీ తగ్గి, రైలు మార్గం ఎక్కువ ఉపయోగిస్తారని తెలిపారు.

దీని వల్ల 20 కోట్ల కిలోల కార్బన్‌డయాక్సైడ్ ఉద్గారం తగ్గుతుందని, అలాగే 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని మంత్రి అశ్వి నీ వైష్ణవ్ వెల్లడించారు. ఇప్పటికే సర్వే పనులు పూర్తవడంతో, కేంద్ర కేబినెట్ నుంచి అధికారిక ఆమోదం లభించటం ఈ ప్రాజెక్టును వేగంగా అమలు చేసే దిశగా సాగనుంది.

# రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు తగ్గించిన ఆర్బీఐ

**హైదరాబాద్ పెన్ పవర్:** ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఇవాళ ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. రెపో రేటుపై 25 బేసిస్ పాయింట్లు తగ్గించినట్లు ఆయన వెల్లడించారు. దీంతో గృహరుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయి. రెపో రేటును 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గించినట్లు ఆర్బీఐ గవర్నర్ తెలిపారు. రెపో రేటు తగ్గించడం వల్ల .. బ్యాంకులపై రుణభారం తగ్గనున్నది.దీని వవల్ల బ్యాంకులు కూడా కస్టమర్లకు తక్కువ రేటుకే వడ్డీ ఇచ్చే అవకాశాలు ఉంటాయి. ఫలితంగా రుణాలపై ఈఎంఐలు తగ్గే ఛాన్సు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. రెపో రేటును 6 శాతానికి తగ్గించాలని ద్రవ్య పరపతి విధాన కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు ఆర్బీఐ గవర్నర్ మల్హోత్రా తెలిపారు.

# దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయు...




**జగిత్యాల,: పెన్ పవర్:** ప్రజల తీర్పు,కార్య కార్యకర్తల శ్రమను లెక్కచేయకుండా ఒక పార్టీ నుంచి గెలిచి స్వలాభం కోసం మరో పార్టీలోకి జంప్ అయినా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మీకు దమ్ముంటే రాజీనామా చేసి ప్రజల తీర్పును కోరాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ డాక్టర్ భోగ శ్రావణి సవాల్ విసిరారు.బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కమల నిలయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ భోగ శ్రావణి విలేకరుల సమావేశంలో మాట్లాడారు మాజీ ఎమ్మెల్సీజీవన్ రెడ్డి టీడీపీకి, మంత్రి పదవికి, ఎమ్మెల్యే పదవికి,రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయ్యారని శ్రావణి తెలిపారు.నేను జగిత్యాల మున్సిపల్ చైర్మన్ పదవికి, అధికార టీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ప్రతిపక్ష బిజెపి పార్టీలో గౌరవప్రదంగా చేరానని శ్రావణి గుర్తు చేశారు.మరి మీరు..దొంగ రాత్రి కాంగ్రెస్ పార్టీలో చేరారని.. కార్యకర్తలు, నాయకులకు చెప్పకుండాబీఆర్ఎస్ ను విడడం న్యాయమేనా అనీ శ్రావణి ప్రశ్నించారు.2018 లో లక్ష ఓట్లు వచ్చాయనీ గర్వంగా చెప్పుకున్నారు కదా, 2023 లో 40 వేల ఓట్లు ఎందుకు తగ్గాయనీ,కోట్లు ఖర్చు పెడితే 8% ఓట్ల తేడాతో గెలిచారు.... మరి అప్పటికీ ఇప్పటికీ ఓట్ల శాతం ఎందుకు తగ్గిందనీ నిలాదిశారు.మీరు అనుభవిస్తున్న పదవి ప్రజల బిక్ష, నిన్ను నమ్మిన కార్యకర్తల కష్టం, మిమ్మల్ని గెలిపించిన నాయకులు జైలులో ఉ%శీ%టే వాళ్ళను మర్చిపోయి దొంగరాత్రి బిల్లుల కోసం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నీతులు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు.నిన్ను నమ్మిన వారి ఆత్మ గౌరవాన్ని పార్టీ కార్యకర్తల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పెట్టినసంజయ్ కుమార్ ది తెరిచినా పుస్తకం కాదు రాక్షస పాలనఅంటూ ఎమ్మెల్యే తీరుపై శ్రావణి మండిపడ్డారు.జగిత్యాలలో కక్ష సాధింపు రాజకీయాలు చేయడం మీతోనే సాధ్యమన్నారు.2017లో భూమి పూజ చేసిన డబుల్ ఇల్లు ఇప్పటి వరకు పూర్తికాలేదనీ,మీ బంధువులే కదా కాంట్రాక్టర్లు ఎందుకు చేయలేదో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సమాధానం చెప్పాలని శ్రావణి ప్రశ్నించారు.4 వేల నుండి 43 వేల ఓట్లు మా కార్యకర్తల కష్టం, పార్టీ సపోర్ట్, ప్రజలు దీవించి ఇచ్చిన గౌరవప్రదమైన తీర్పు అనీ శ్రావణి అన్నారు.స్థానం గురించి మాట్లాడుతున్నా ఎమ్మెల్యే ప్రజలు నీపై ఉన్న అభిప్రాయం ఇటీవల జరిగిన సర్వేలో మిమ్మల్ని 108వ స్థానంలో ఉంచారనీ అది గుర్తుపెట్టుకుని మాట్లాడండనీ హితవు పలికారు.బీఆర్ఎస్, కాంగ్రెస్ లో ఏ పార్టీ నుండి టికెట్ తెచ్చుకుంటావో, నేను బిజెపి తరపున నిలుచుంటా, పోటీ చేస్తా, ప్రజాక్షేత్రంలో తేల్చుకుందాం రా అనీ శ్రావణి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు సవాల్ చేశారు.

ఇటీవల కొన్ని మీడియా పత్రికల్లో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్థాయి గురించి మాట్లాడినందుకు గాను భోగ శ్రావణి ఎమ్మెల్యే మాటలకు చురకలు అంటించారు.ప్రజలందరికి విజ్ఞప్తి చేస్తున్నా జగిత్యాల ప్రజలు ఎమ్మెల్యేకి రాబోయే కాలంలో తగిన బుద్ధి చెబుతారనీ శ్రావణి పేర్కొన్నారు.

# త్వరలోనే ఔషధ ఉత్పత్తులపై సుంకాల మోత: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్

**న్యూ ఢిల్లీ ఏప్రిల్ 9 పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో వాణిజ్య యుద్ధానికి తెరతీసిన విషయం తెలిసిందే. భారత్ సహా పలు దేశాలపై టారిఫ్‌లు ప్రకటించారు. తాజాగా మరో బాంబు పేల్చారు అధ్యక్షుడు. త్వరలోనే ఔషధ ఉత్పత్తులపై సుంకాల మోత మోగించనున్నట్లు ప్రకటించారు. అమెరికాకు దిగుమతయ్యే ఔషధ ఉత్పత్తులపై భారీ ఎత్తున టారిఫ్‌లు విధించనున్నట్లు తెలిపారు.మంగళవారం రాత్రి నేషనల్ రిపబ్లికన్ కాంగ్రెషనల్ కమిటీ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. అమెరికాలో ఫార్మా ఉత్పత్తులు తయారు కావడం లేదన్నారు. అందుకే ఇతర దేశాల నుంచి వచ్చే ఔషధ ఉత్పత్తులపై సుంకాలు విధించనున్నట్లు తెలిపారు. ఈ చర్యతో చైనా సహా వివిధ దేశాల్లోని ఫార్మా కంపెనీలన్నీ అమెరికాకు తరలివస్తాయని, ఇక్కడ తమ ప్లాంట్లను తెరుస్తాయని వ్యాఖ్యానించారు. కాగా, ఏప్రిల్ 2న భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, వీటిలో ఔషధ ఉత్పత్తులకు తాత్కాలికంగా మినహాయింపు లభించింది. ఇప్పుడు వాటిపై కూడా త్వరలోనే సుంకాలు విధించనున్నట్లు అధ్యక్షుడు ప్రకటించారు.ట్రంప్ నిర్ణయంతో భారత్‌కు పెద్ద ఎదురుదెబ్బే అని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే..




భారత ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులకు అమెరికా అతిపెద్ద ఎగుమతి మార్కెట్‌గా ఉంది. అమెరికా ప్రజలకు సరసమైన ధరలకే నాణ్యమైన ఔషధాలు అందడంలో భారతీయ ఫార్మా కంపెనీలది కీలకపాత్ర. భారత్ అమెరికాకు చేసే ఔషధ ఎగుమతులు ఎక్కువగా జనరిక్ మందులే ఉన్నాయని నిపుణులు పేర్కొన్నారు. అమెరికాకు భారత్ నుంచి 9 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అవుతున్నాయి. భారత్ చేసుకుంటున్న దిగుమతులతో పోల్చితే ఇది 10 రెట్లు అధికం.అమెరికాలో లభించే జనరిక్ ఔషధాల్లో దాదాపు 70 శాతం దిగుమతి అయినవే.

ఇందులో సుమారు 50 శాతం భారత్ నుంచి వచ్చినవే. సిప్లా, లుపిన్, సన్ ఫార్మా వంటి సంస్థలతో పోల్చితే జనరిక్ ఔషధాలను భారీగా ఉత్పత్తి చేస్తున్న జైడస్, అరబిందో, డాక్టర్ రెడ్డీస్ తదితర కంపెనీలపైనే అమెరికా టారిఫ్ పెంపు ప్రభావం ఎక్కువగా ఉంటుందన్న అంచనాలున్నాయి. ఈ నేపథ్యంలో ఫార్మా కంపెనీలు.. అమెరికా మార్కెట్ నుంచి యూరోపా, ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల మార్కెట్ల వైపునకు వెళ్లడమే ఉత్తమమని ఔషధ రంగ నిపుణులు భావిస్తున్నారు.

# దేశవ్యాప్తంగా దంచికొడుతున్నా ఎండలు

## భానుడి భగభగలకు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్న జనాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** దేశవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి . పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే భారీగా నమోదవుతున్నాయి. భానుడి భగభగలకు జనాలు బయటకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. వృద్ధులు, పిల్లలు ఉక్కపోతకు అల్లాడిపోతున్నారు. దేశంలోని పలు రాష్ట్రాలను మంగళవారం వేడిగాలులు వణికించాయి. దేశరాజధాని ఢిల్లీ సహా గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ముఖ్యంగా ఎడారి రాష్ట్రం రాజస్థాన్ లోని బార్మర్ లో దేశంలోనే అత్యధికంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అక్కడ మంగళవారం 46.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ (%×వీణ%) తెలిపింది. ఇది సాధారణం కంటే 7.6 డిగ్రీలు ఎక్కువ అని పేర్కొంది. బార్మర్‌తోపాటు ఇతర ప్రాంతాల్లో కూడా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. జైసల్మేర్‌లో 45 డిగ్రీల సెల్సియస్, చిత్తోర్‌గఢ్‌లో 44.5 డిగ్రీల సెల్సియస్, బికనీర్‌లో 44.4 డిగ్రీల సెల్సియస్, గంగానగర్‌లో 44.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆయా ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 7 నుంచి 9 డిగ్రీల సెల్సియస్ ఎక్కువ అని ఐఎండీ తెలిపింది.ఇక దేశరాజధాని ఢిల్లీలోని ప్రాథమిక వాతావరణ కేంద్రం సఫ్దర్‌జంగ్ అబ్జర్వేటరీలో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. దీంతో రాజధానిలో ఐఎండీ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. సోమవారం సఫ్దర్‌జంగ్‌లో ఉష్ణోగ్రతలు 40.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు ఐఎండీ పేర్కొంది. ఇది సాధారణం కంటే 5.1 డిగ్రీలు ఎక్కువ. గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని మొత్తం 27 స్టేషన్లలో 43 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. వాటిలో కనీసం 19 స్టేషన్లలో వేడిగాలులు నుండి తీవ్రమైన వేడిగాలులు నమోదైనట్లు




పేర్కొంది.మరోవైపు గుజరాత్‌లోని సురేంద్ర నగర్‌లో 44.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజ్‌కోట్‌లో 44 డిగ్రీల సెల్సియస్, అమ్రేలిలో 43.8 డిగ్రీల సెల్సియస్, మహువ, కాండ్లాలో 43.4 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మహువలో సాధారణం కంటే 8.3 డిగ్రీలు ఎక్కువ అని ఐఎండీ పేర్కొంది. మహారాష్ట్రలోని అకోలాలో 44.1 డిగ్రీల సెల్సియస్, నందుర్‌బార్‌లో 43.5 డిగ్రీల సెల్సియస్, జల్గావ్‌లో 43.3 డిగ్రీల సెల్సియస్, అమరావతిలో 43 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మధ్యప్రదేశ్‌లోని గుణ, రత్లామ్‌లలో ఉష్ణోగ్రతలు వరుసగా 43.4, 43.2 డిగ్రీల సెల్సియస్ నమోదయ్యాయి. ఏప్రిల్ 10, 11 తేదీల్లో గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వేడిగాలుల పరిస్థితుల నుంచి ఉపశమనం లభించొచ్చని ఐఎండీ అంచనా వేసింది.